క్లుప్తంగా

నెరవేరిన పేదల సొంతింటి కల



గృహ ప్రవేశం చేస్తున్న హరిబాబు, వైస్ ఎంపీపీ, తదితరులు

మాకవరపాలెం: పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేర్చిందని తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి తెలిపారు. తామరం జగనన్న కాలనీలో లబ్ధిదారు సూరంపూడి శాంతిరాణి నూతనంగా ఇల్లు నిర్మించుకున్నారు. ఆదివారం వారు ఇక్కడ గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్లతరబడి సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు జగనన్న కాలనీలు వరంలా మారాయన్నారు. స్థలాలతోపాటు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పేదలకు సొంతింటి కల నెరవేరిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొంతిన చెల్లారత్నం పాల్గొన్నారు.

నేత్ర శస్త్రచికిత్సలకు 35 మంది ఎంపిక



కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్టు

రావికమతం: వాసవి క్లబ్, వనితా వాసవీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కొత్తకోటలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిస్టు వరహాలు 106 మందికి నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 35 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేసి విశాఖ తరలించారు. సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, శంకర్ ఫౌండేషన్ ఏరియా కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్, వాసవీ క్లబ్ ప్రతినిధులు కె.రమేష్, కె.నరేంద్ర, వనితా వాసవీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చలో అమరావతి పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దివ్యాంగులు

రావికమతం: ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 9న తలపెట్టిన చలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ వికలాంగ సమాఖ్య అధ్యక్షుడు గంగ్రెడ్డి రాము కోరారు. సమాఖ్య నియోజకవర్గ స్థాయి సమావేశం ఆదివారం రావికమతంలో నిర్వహించారు. ముందుగా పోస్టర్‌ను విడుదల చేశారు. 21 డిమాండ్లను పరిష్కరించుకునేందుకు భారీగా దివ్యాంగులు తరలిరావాలని కోరారు. సమాఖ్య మండల నాయకుడు గెంజ శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'పది' హాల్ టికెట్ల డౌన్‌లోడ్

మాకవరపాలెం: ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు సోమవారం నుంచి హాల్‌టికెట్లు తీసుకోవాలని ఎంఈవో మూర్తి ఆదివారం తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఆయా పాఠశాలల్లోని హెచ్‌ఎంల ద్వారా సోమవారం మధ్యాహ్నం నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన నేడు

దేవరాపల్లి: స్థానిక ఉమామహేశ్వరి దేవి ఆలయ ప్రాంగణ సమీపంలో ఆడిటోరియం, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సోమవారం శంకుస్థాపన చేస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు తెలిపారు. వీటికి రూ. 90 లక్షలు మంజూరు చేశారన్నారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

నాతవరం: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 5న నిర్వహించన్నామని ఎంపీడీవో జె. రాంబాబు తెలిపారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులంతా విధిగా హాజరు కావాలన్నారు.

పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

- చుక్కల మందు వేసిన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్



పోలియో చుక్కలు వేస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే గణేష్



తెనుగుపూడిలో పల్స్ పోలియో బూత్‌ను పర్యవేక్షిస్తున్న డీఎంవో వరహాలుదొర



చోడవరం సీహెచ్‌సీలో చుక్కల మందు వేస్తున్న డాక్టర్



గొలుగొండలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి శ్యామ్



చోడవరం రూరల్: పల్స్ పోలియోను ప్రారంభిస్తున్న ఎంపీపీ గాడి కాసు



పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి

బుచ్చియ్యపేట: అపుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఆదివారం ఆయన తురకలపూడి పీహెచ్‌సీలో పోలియో చుక్కల పంపిణీని ప్రారంభించారు. జేసీఎస్ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు, వైస్ ప్రెసిడెంట్ గంట్ల అప్పలనాయుడు, సర్పంచ్ గోవింద్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి భూషణం, కాసు పాల్గొన్నారు.

నర్సీపట్నం: పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో చిన్నారులకు విధిగా చుక్కలు మందు వేయించాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి భూషణ ఐటీఐలో నిర్వహించిన పోలియో శిబిరంలో ఆయన పాల్గొని, పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యరకన్నపాలెంలో..

వేములపూడి పీహెచ్‌సీ పరిధి యరకన్నపాలెంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణమ్మ, ఎం.ఎల్.హెచ్.పి సుమిత్ర, ఎ.ఎన్.ఎం రమాదేవి, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చియ్యపేట: పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం చుక్కల మందు పంపిణీ చేస్తున్నట్టు ఉమ్మడి జిల్లా జెడ్పీటీసీ ఫోరం అధ్యక్షుడు దొండా రాంబాబు అన్నారు. వడ్డాది పీహెచ్‌సీలో ఆయన చిన్నారులకు చుక్కల మందు వేశారు. కార్యక్రమాన్ని డాక్టర్ మౌనిక పర్యవేక్షించారు. డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దన్ పాల్గొన్నారు.

చోడవరం రూరల్: మండలంలో 8305 మందికి గాను 7806 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వైద్యులు ఎస్.వినయ్‌కుమార్, హిమబిందుల నేతృత్వంలో చోడవరంలో ఈ కార్య క్రమాన్ని ఎంపీపీ గాడి కాసు ప్రారంభించారు. ఆర్టీసీ బస్సు స్టేషన్‌లో పోలియో చుక్కలు వేసినట్టు ఎంపీహెచ్‌వో రవికుమార్ తెలిపారు. గవరవరం పీహెచ్‌సీ పరిధిలో జోనల్ మలేరియా ఆఫీసర్ శాంతిప్రభ, వైద్యాధికారులు ఎం.ప్రదీప్, మేఘన, సత్యదీపిక, భారతిల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

రోలుగుంట: వైద్యులు ధనలక్ష్మి, సునీతల పర్యవేక్షణలో రోలుగుంట, బుచ్చింపేట పీహెచ్‌సీల పరిధిలో పల్స్ పోలియో నిర్వహించారు. బుచ్చింపేటలో సర్పంచ్ ఉలబాల చంద్ర, కొవ్వూరులో సర్పంచ్ కాంతమ్మ ప్రారంభించారు. కార్యక్రమాలను వైద్యులు శ్రావణి, శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌ఈవోలు కృష్ణ, నూకరాజు పరిశీలించారు.

మాడుగుల రూరల్: పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతమైంది. కింతలి, కె.జె.పురం, వడ్డాది పీహెచ్‌సీ పరిధిలో 96 శాతం మందికి చుక్కల మందు వేశారు. ఎం. కోటపాడులో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కె.జె.పురం పీహెచ్‌సీ వైద్యాధికారులు ప్రసాదుపాత్రుడు, లీలాప్రసాదు, పాల్గొన్నారు. కె.జె.పురంలో సర్పంచ్ జామి రమణబాబు చిన్నారులకు చుక్కల మందు వేశారు. మాడుగుల దేవి ఆలయంలో వైద్యాధికారి ప్రసాదు పాత్రుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కె.కోటపాడు: చౌడువాడ పీహెచ్‌సీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారి నిర్మల పరిశీలించారు. కె.కోటపాడు బస్టాప్ వద్ద ఆమె చిన్నారులకు చుక్కల మందు వేశారు. 2,259 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. లంకవానిపాలెం పీహెచ్‌సీ పరిధిలో 25 కేంద్రాల్లో 1,950 మంది చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు వైద్యాధికారి శైలజ తెలిపారు.

దేవరాపల్లి: మండలంలో దేవరాపల్లిలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మామిడిపల్లిలో జెడ్పీటీసీ కర్రి సత్యం, బోయిలకింతాడలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ బూరె బాబూరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. తెనుగుపూడిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి(డీఎంవో) కె. వరహాలు దొర పర్యవేక్షించారు. వెరసి మండల వ్యాప్తంగా దేవరాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు ఇ. పూజ్య మేఘన, డి.వనజ, వేచలం వైద్యాధికారులు బి. హారిక, జి. గోవింద రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

మాకవరపాలెం: బూరుగుపాలెం పీహెచ్‌సీ పరిధిలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, మాకవరపాలెంలో జెడ్పీటీసీ పెట్ల సత్యవేణి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో 3,530 మంది చిన్నారులకుగాను 95 శాతం మందికి చుక్కలు వేసినట్టు వైద్యాధికారులు చరిష్మ, సీతారామలక్ష్మి తెలిపారు.

నాతవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శత శాతం పోలియోను నివారించడమే ధ్యేయంగా పని చేస్తున్నాయని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స అన్నారు. సరుగుడులో ఎంపీపీ, నాతవరంలో జెడ్పీటీసీ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యాధికారులు ప్రసన్న అనూష్ రాజేష్‌నాయుడు, సర్పంచ్ గోలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు పాల్గొన్నారు.

రావికమతం: మండలంలోని రెండు పీహెచ్‌సీల పరిధిలో 5,280 మంది పిల్లలందరికీ చుక్కల మందు వేశారు. కొత్తకోట పీహెచ్‌సీ పరిధిలో జెడ్.కొత్తపట్నంలో అడవిరాజులబాబు పండగ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన బంధువుల పిల్లలకూ చుక్కలు మందు వేశామని వైద్యాధికారి శ్రీరజని, సురేఖ తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి పాతాళ రామారావు పాల్గొన్నారు.

చీడికాడ: అప్పలరాజుపురంలో ఎంపీపీ కురచా జయమ్మ చిన్నారికి చుక్కలు మందు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చీడికాడ పరిధిలో 1,657 మంది, పెదగోగాడ పరిధిలో 2,664 మంది పిల్లలకుగాను 90 శాతం పూర్తి చేశామని వైద్యుడు సునిల్ తెలిపారు.

గొలుగొండ: మండలంలో పల్స్ పోలియో కార్యక్రమంలో 98 శాతం పూర్తి చేశామని వైద్యాధికారి శ్యామ్ తెలిపారు. గొలుగొండ, చీడిగుమ్మల, కృష్ణదేవిపేట పీహెచ్‌సీ పరిధిలో చిన్నారులకు చుక్కలు వేశామన్నారు. మిగతా చిన్నారులకు సోమవారం ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేస్తామని తెలిపారు.



చీడికాడ: చిన్నారికి చుక్కల మందు వేస్తున్న ఎంపీపీ జయమ్మ



రావికమతం: పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి శ్రీరజని



నాతవరంలో పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ అప్పలనర్స, సర్పంచ్ రాణి



రోలుగుంట: కొవ్వూరులో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ కాంతమ్మ



సరుగుడులో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి



మామిడిపల్లిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ కర్రి సత్యం



బూరుగుపాలెంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సత్యనారాయణ



ఎం. కోటపాడులో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రాజారామ్



దేవరాపల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి



కె.కోటపాడులో చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న వైద్యాధికారి నిర్మల

పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



పెరటి కోళ్ల పెంపకంపై సూచనలు చేస్తున్న కేవీకే పశువైద్య శాస్త్రవేత్త విజయరాణి

నాతవరం: పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందవచ్చునని రాంబిల్లి మండలం హరిపురం కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్య శాస్త్రవేత్త విజయరాణి తెలిపారు. మండలంలోని ములగపూడి రామాలయం వద్ద ఆదివారం పెరటికోళ్ల పెంపకం, వాటి ఉపయోగాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పెరటి కోళ్లు ఏ విధంగా పెంచాలి, వ్యాధులు రాకుండా ఏవిధమైన జాగ్రత్తలు ముందుగా చేపట్టాలి. తదితర విషయాలపై ఈ సందర్భంగా ఆమె వివరించారు. కోళ్లు పెంచేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. పాడిరైతులు, కోళ్ల పెంపకందారులు పశు వైద్యాధికారులు సూచనలు పాటించాలన్నారు. రైతు భరోసా కేంద్రంలో పశు వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మార్తి నాగమణి, వికాస వాణి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఆర్.జగ్గారావు, రైతులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా భక్తాంజనేయ ఆలయ ప్రారంభోత్సవం

కె.కోటపాడు: రామచంద్రపురంలో నూతనంగా నిర్మించిన భక్తాంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. రెండు రోజులుగా హోమాగ్ని కార్యక్రమాలను శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. ఆలయ ప్రారంభోత్సవంతోపాటు భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులతోపాటు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, సర్పంచ్ బండారు ఈశ్వరమ్మ, ఎంపీటీసీ పల్లా కన్నమ్మ, కమిటీ సభ్యులు బండారు పోలిబాబు, అక్కునాయుడు(టైల్స్) దర్శించుకున్నారు.

ఉత్తమ సేవలందించే వారికి సమాజంలో గుర్తింపు

మాడుగుల రూరల్: ఉత్తమ సేవలందించే అధికారులకు సమాజంలో గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. జంపెన, సత్యవరం వీఆర్వోగా పనిచేసి గత నెల 29న ఉద్యోగ విరమణ చేసిన పాత్రుడు, స్థానిక తహసీల్దారు కార్యాలయంలో హెచ్‌డీటీగా పనిచేసి చోడవరం బదిలీపై వెళ్లిన పి. సత్యనారాయణ, పాయకరావుపేట బదిలీపై వెళ్లిన రీసర్వే హెచ్‌డీటీ కె. అప్పారావులకు ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సన్మానం చేశారు. తహసీల్దారు టి. సత్యనారాయణ, బదిలీపై వెళ్లిన తహసీల్దారు పి.వి. రత్నం, డీటీ లక్ష్మయ్య, వీఆర్వోల సంఘం నాయకులు పెదబాబు, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు చింతా వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

హుషారుగా రేస్ గుర్రం పరుగు పోటీలు



అమ్మవారి సేవలో డిప్యూటీ సీఎం బూడి



పోటీల్లో దౌడు తీస్తున్న గుర్రం

మాడుగుల: ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో మోదకొండమ్మ పాదాల తీర్థం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దర్శించుకున్నారు. ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, మండల సచివాలయాలు కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కరణం రాము, వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు. స్థానిక మోదమాంబ వర్తక సంఘం ఆధ్వర్యంలో రేస్ గుర్రాల పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఆకట్టుకున్నాయి. స్థానిక వర్తకుడు కాళింగ అప్పలనాయుడు ఆర్థిక సహకారంతో అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

42 మంది యువకుల రక్తదానం



శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

కె.కోటపాడు: అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎ.కోడూరు హైస్కూల్‌లో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామంతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన 42 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలను, నిర్వాహకులను జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అభినందించారు. రక్తదాతలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జి.వెంకటరావు, చిరికి శ్రీనివాసరావు, సూర్రెడ్డి బాబూరావు, లెక్కల కోటేశ్వరరావు, దొగ్గ ఎరుకునాయుడు, శివ ప్రసాద్, లెక్కల శ్రీధర్ పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్లదే బాధ్యత



మాట్లాడుతున్న జెడ్పీటీసీ గిరిబాబు

గొలుగొండ: వైఎస్సార్‌సీపీ నియమించిన బూత్ కన్వీనర్లు బాధ్యతగా పనిచేయాలని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు తెలిపారు. చీడిగుమ్మలలో ఆదివారం బూత్ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామంలో ఓటర్ల జాబితాను పరిశీలించి బోగస్ ఓట్లు తొలగించాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, పార్టీ యూత్ విభాగం మండలాధ్యక్షుడు రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ రాజారామ్, జెడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ

మాడుగుల రూరల్: ఎల్.పొన్నవోలు పంచాయతీ శివారు ఎల్.కృష్ణాపురంలో నూతనంగా రామాలయ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, జెడ్పీటీసీ సభ్యురాలు కిముడు రమణమ్మ పాల్గొనగా, అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తులు సహకారంతో రామాలయం నిర్మాణం చేపట్టారు. సర్పంచ్ వేగ్నిశ ప్రభాకర్‌రాజు, జాలంపల్లి సర్పంచ్ గణతూరి దారమల్లేశ్వరి, చిన్ని, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వైన్‌షాపు వాచ్‌మన్ మృతి



వాచ్‌మన్ మృతదేహం వద్ద రోదిస్తున్న భార్యాపిల్లలు

చోడవరం రూరల్: ప్రభుత్వ వైన్‌షాప్ వద్ద నైట్ వాచ్‌మన్ సిరసపల్లి వెంకటరావు(55) గుండెపోటుకు గురై మృతి చెందాడు. పట్టణంలోని ఎడ్లవీధికి చెందిన ఆయన అటవీశాఖ కార్యాలయం సమీపంలోని వైన్‌షాపులో నైట్ వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే ఆదివారం రాత్రి విధులకు వెళ్లగా, అకస్మాత్తుగా గుండెపోటుకు గురి కావడంతో కుప్పకూలిపోయాడు. వైద్య చికిత్సకు తరలించేందుకు చూడగా అప్పటికే తుదిశ్వాస విడిచినట్టు తేలింది. కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకుని బోరున విలపించారు. మృతుడికి భార్య చాముండేశ్వరి, కుమార్తె తేజ సంతానం ఉన్నారు. వెంకటరావు వైఎస్సార్ సీపీకి నమ్మకమైన కార్యకర్త కావడంతో చోడవరం పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

తాగునీటి ఇబ్బంది లేకుండా ఇంటింటి కుళాయిలు



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కె.కోటపాడు: గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు జలజీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. కింతాడ పంచాయతీ కూండ్రపువానిపాలెంలో రూ.30 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించిన 20 వేల లీటర్ల మంచినీటి పథకం ట్యాంకు, ఇంటింటి కుళాయిలను ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచినీటి పథకం వద్ద శిలాఫలకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారు ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, ఎంపీటీసీ పల్లా కన్నమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అల్లు శ్వేత, జి.లక్ష్మణరావు, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి రామునాయుడు పాల్గొన్నారు.

400 మందికి రగ్గులు, వంట పాత్రల పంపిణీ



రగ్గులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రావికమతం: విశాఖకు చెందిన రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ సభ్యులు ఆదివారం తట్టబంద గ్రామంలో 400 మంది పేదలకు రగ్గులు, వంట పాత్రలను పంపిణీ చేశారు. సంస్థ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఇక్కడ మూడేళ్లుగా రూ.లక్షల విలువైన సామాన్లను అందిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పరిశం రమణరాజు, తదితరులు పాల్గొన్నారు.